ప్రజల మాట ప్రగతి బాట

రాజేంద్రనగర్
నియోజకవర్గం

బైరాగిగూడలో రోడ్‌షోలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న
వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్లు ఉషారాణి

మణికొండ మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర ట్రేడ్‌యూనియన్
ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, ప్రత్యూష ఫౌండేషన్ చైర్మన్ సరోజి

కోకాపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ
మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు నర్సింహ

బీఆర్ఎస్‌లో ఎంఐఎం నాయకుల చేరిక

మణికొండ, నవంబర్ 21 : గండిపేట మండల ఎంఐఎం పార్టీకి భారీ షాక్ తగిలింది. మజ్లిస్‌పార్టీ సీనియర్ నేత, మండల పార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్ పాషా వెయ్యిమంది అనుచరులతో కలిసి మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షించా యని, మైనార్టీలకు సముచిత స్థానం బీఆర్ఎస్ పార్టీలోనే దక్కుతుందన్న విశ్వాసంతో తామంతా బీఆర్ఎస్‌లో చేరుతున్నామని ముక్తార్‌పాషా తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే పరమావధిగా పదిహేనేళ్లుగా ప్రజలతోనే ఉంటూ ప్రజాసమస్యలను అవిశ్రాంతంగా పరిష్కరిస్తున్నానన్నారు. నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేశ్, పార్టీ అధ్యక్షుడు నర్సింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రవీణ్‌యాదవ్, నాయకులు నీలేశ్‌ప్రసాద్ దూబే, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the general public are hereby informed that my client Smt. Syed Unnisa Begum, W/o. Md. Jahangir, R/o. Hyderabad- has entered into agreement of sale for land admeasuring 0-15 Guntas in survey no. 146A9, and 0-14 Gts, total admeasuring 0-29 Gts respectively, in Survey No. 146/A8/1, 146A9, in Survey No. 146A9, Ext- 0-0750 Gts, 146/A8/A2, Ext- 0-0750 Gts, total Extent 0-29 Gts, in Kothapally Village, Shankerpally Mandal, (now in Mokila Mandal) R.R.Dist.from Sri. Chakali Ravinder, S/o. Venkataiah, Chakali Srinivas, S/o. Venkataiah and Chakali Gandaiah, S/o. Jangaiah.

If any person having any objection/s whatsoever it may be, contact the undersigned, within7 days along with the relevant documents from the date of publication of this notice. Thereafter no objection shall be entertained and my client shall proceed for registration accordingly.

SCHEDULE

All that part and parcel of agricultural lands in survey no. 146/A8/1, Ext- 0-0750 Guntas, 146/A8/2 Ext- 0-0750 Guntas, 146A9, an extent of 0-14 Gts, total Extent 0-29 Gts, in Kothapally Village, Shankerpally Mandal, (now Mokila Mandal) R.R.Dist.

Sd/- **DURGA CHARAN GEHLOTH,** Advocate
M/S. RG ASSOCIATES
F.No. 202, Sri Venkata Ramana Appt, Thakur Mansion lane, Adj. CMR Jewellry, Somajiguda, Hyderabad – 500082, T.S
040-2340-5050/ 9030705050

ప్రచారంలో భాగంగా మహిళా ప్రజాప్రతినిధులతో
ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్

నర్కూడలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న
ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

● ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ● ఇంటింటికీ ప్రచారంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్ రూరల్, నవంబర్ 21 : రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీలోని కోత్వాల్‌గూడ, ఎయిర్‌పోర్టు కాలనీ, ఇంద్రారెడ్డికాలనీ,ఊటుపల్లి,తొండుపల్లి, గొల్లపల్లిలలో ప్రచారం నిర్వహించారు. గొల్లపల్లిలో నిర్వహించిన రోడ్డుషోలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని పాలన సాగిస్తున్నట్లు తెలిపారు.

● మండలంలోని నర్కూడలో జడ్పీటీసీ తన్విరాజు, ఎంపీపీ జయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు నీరటి రాజుముదిరాజ్, దిద్యాలశ్రీనివాస్, కుమార్‌గౌడ్, విశ్వనాథం, నీరటి శేఖర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

● మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 21: తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్‌దాస్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ తదితర ప్రాంతాల్లో మంగళవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

● బండ్లగూడ, నవంబర్ 21 : రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సీపీ రంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఇంద్రారెడ్డి కాలనీలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్‌ను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

● బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మేయర్ మహేందర్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

● మణికొండ,నవంబర్ 21: రాజేంద్రనగర్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను ఎగురవేసి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా అందజేస్తామని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, పార్టీ అధ్యక్షుడు నరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలల్లో వారు వేర్వురుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా కరపత్రాలను పంచుతూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

● రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ప్రజలంతా మద్దతు పలకాలని ఆమె మహిళా నేతలతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు.

● అత్తాపూర్, నవంబర్ 21: అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలను ప్రజలకు వివరిస్తు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ఆరో డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

లక్ష్మీగూడలో ప్రచారంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్
మాజీ కార్పొరేటర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రేమ్‌దాస్‌గౌడ్

హైదర్‌గూడలో ఇంటింటి ప్రచారంలో భాగంగా
మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు